డైనమిక్
# జనం వాయిస్
RNI NO: TGTEL/26/A0383
తెలుగు దినపత్రిక
WWW.JANAMVOICE.COM
DYNAMIC JANAMVOICE
HYDERABAD RANGAREDDY KARIMNAGAR KHAMMAM WARANGAL ADILABAD NIZAMABAD NALGONDA MEDAK MAHABOOBNAGAR

**విలేకరులు కావలెను..**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనాత్మకమైన వార్త కథనాలతో వెలువడుతున్న డైనమిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక కు విలేకరులు కావలెను.అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత... కొత్త వారికి అవకాశం..

సంప్రదించండి: 8121158069

| పెద్దపల్లి Peddapalli | శుక్రవారం Friday | 27 -02 -2026 27 -02 -2026 | సంపుటి: 01 Volume: 01 | సంచిక: 40 Issue: 40 | పేజీలు: 08 Pages: 08 | వెల:02/- Cost :02/- |
|---|---|---|---|---|---|---|

## కలవరపెడుతున్న ఆత్మహత్యలు.

- యువతుల ఆత్మహత్యల తీవ్ర కలకలం.
- రెండు రోజుల వ్యవధిలోనే ముగ్గురు యువతులు.
- ప్రేమ విఫలమైందనే కారణంతో తమ నిండు జీవితాలను అర్థాంతరంగా ముగింపు.



2

## ప్రధాని మోడీకి అరుదైన గౌరవం

ఇజ్రాయెల్, పాలస్తీనా, దేశాల నుంచి అత్యున్నత పౌర పురస్కారాలు.






# మా ఉసురు తగులుద్ది

- ఓట్లేస్తే ఇండ్లు కూలుస్తారా..
- 50 ఇళ్లను రెవెన్యూ అధికారులు కూల్చివేత.
- భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు.
- ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం ఇంట్లోని సామాన్లు సర్దుకోవడానికి కూడా సమయం ఇవ్వలేదు.
- అప్పులు చేసి కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఒక్కో ఇటుక పేర్చుకుని నిర్మించుకున్న ఇళ్లు.

**జనం వాయిస్, ఖమ్మం, ఫిబ్రవరి 26**

ఖమ్మం నగరాన్ని ఆనుకుని ఉన్నవెలుగుమట్ల భూదాన్ భూముల్లో నిర్మించుకున్న సుమారు 650



ఇళ్లను రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేశారు. ఎటువంటి ఇవ్వకుండా జేసీబీలతో గూడును నేలమట్టం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీ పనులు చేసుకుంటూ, అప్పులు చేసి కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఒక్కో ఇటుక పేర్చుకుని నిర్మించుకున్న ఇళ్లు కళ్లముందే ధ్వంసమవుతుంటే మహిళలు, వృద్ధులు అడ్డంగా పడుతూ రోదించిన తీరు అక్కడి వారిని కలిచివేసిందిఈ భూములు భూదాన్ బోర్డుకు చెందినవని, ఇవి ప్రభుత్వ పరిధిలోకి వస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. గత ఎనిమిది నెలలుగా పేదలు ఈ భూమిలో గుడిసెలు - మిగతా 2 లో...

## షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం

- జూబ్లీహిల్స్‌లోని మంగళగౌరి సిల్క్స్ షాపింగ్‌మాల్‌లో ఒక్కసారిగా మంటలు



2

**జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 26**

హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. రోడ్ నంబర్ 36లోని మెట్రో స్టేషన్ పక్కనే ఉన్న ప్రముఖ వస్త్ర దుకాణం మంగళగౌరి సిల్క్స్ షాపింగ్‌మాల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షాపింగ్ మాల్ లోపలి భాగంలో ప్రారంభమైన మంటలు అత్యంత వేగంగా భవనం మొత్తానికి విస్తరించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, మంటలు మొదట లోపల అంటుకొని ఆ తర్వాత భవనం వెలుపల ఉన్న డెకరేషన్ సెట్టింగ్‌లతోపాటు మొత్తం భవనాన్ని చుట్టుముట్టాయి. వస్త్ర దుకాణం కావడంతో లోపల ఉన్న భారీ వస్త్ర నిల్వలు మంటలు త్వరగా వ్యాప్తించడానికి కారణమైనట్టు తెలుస్తోంది. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో మెట్రోస్టేషన్ మీదుగా వెళ్లే ప్రయాణికులు, వాహనాదారులు తీవ్ర ఉబ్బందులకు గురయ్యారు.సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.

## రాష్ట్రానికి కొత్త సిఎస్, డిజిపిలు ఎవరు?

- ప్రస్తుతం సిఎస్‌గా ఉన్న రామకృష్ణారావు పదవీకాలం వచ్చేనెల 31వ తేదీతో పూర్తి.
- ఇన్‌చార్జీ డిజిపి శివధర్‌రెడ్డిది ఏప్రిల్ నెలతో పదవీకాలం పూర్తి.
- రాష్ట్రంలో కొత్త సిఎస్, డిజిపిలు ఎవరన్నది ప్రస్తుతం సస్పెన్స్.




**జనం వాయిస్, హైదరాబాద్ ఫిబ్రవరి 26**

రాష్ట్రంలో కొత్త సిఎస్, డిజిపిలు ఎవరన్నది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. ప్రస్తుతం సిఎస్‌గా ఉన్న రామకృష్ణారావు పదవీకాలం వచ్చేనెల 31వ తేదీతో పూర్తి కానుండగా, ఇన్‌చార్జీ డిజిపి శివధర్‌రెడ్డిది ఏప్రిల్ నెలతో పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలోనే తమకే ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలని ప్రస్తుత సిఎ స్, డిజిపిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టుగా తెలిసింది. అయితే, వారికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వకుండా తమకు ఈ పదవులు కేటాయించాలని సీనియర్ ఐఏఎస్, ఐపిఎస్‌లు ప్రభుత్వానికి విన్నవించినట్టుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే ఈ పదవుల కోసం పోటీపడుతున్న ఆశావహులు ఈ పదవులను దక్కించుకునేలా తమవంతు ప్రయత్నా లు చేస్తున్నట్టుగా సెక్రటేరియట్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. 2025 ఏప్రిల్ 30వ తేదీన రామకృష్ణారావు సిఎస్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 ఆగష్టు 31తో పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఆయన సర్వీస్‌ను ప్రభుత్వం 7 నెలలు పొడిగించింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత సిఎస్ - మిగతా 2 లో...

## ప్రభుత్వ విద్యకు కొత్త దిశ

- సమగ్ర మార్పులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం.
- కోర్ అర్బన్ ప్రాంత పాఠశాలలకు అత్యున్నత మౌలిక వసతులు.
- ఉదయ భోజన పథకం, పాల సరఫరా పకడ్బందీ అమలు.
- అధిక ఫీజులపై కఠిన నిబంధనలు, రవాణా సదుపాయాల పైలట్ ప్రాజెక్ట్.



2 లో

**జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 26:**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విద్యాశాఖపై విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నాణ్యత పెంపు దిశగా కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు సామాన్యుల ఆశ్రయంగా మాత్రమే కాకుండా, అత్యుత్తమ విద్య అందించే కేంద్రాలుగా మారాలనే లక్ష్యంతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా కోర్ అర్బన్ ప్రాంతంలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లోటుపాట్లను వెంటనే గుర్తించి సరిదిద్దాలని ఆదేశించారు. యంగ్ ఇండియా సమగ్ర పాఠశాలల నిర్మాణంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన కఠినంగా సూచించారు. ఈ పాఠశాలలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని, ఆధునిక తరగతి గదులు, సాంకేతిక సదుపాయాలు, శాస్త్ర ప్రయోగశాలలు, క్రీడా మైదానాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి అన్ని వసతులు కలిగి ఉండాలని

## బిఆర్‌ఎస్ హయాంలోనే గుడిసెల కూల్చివేత

- వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి స్పష్టీకరణ.
- అర్హులైన వారికి ఇల్లు, స్థలం ఇస్తామని హామీ.
- పేదల పేరుతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న విమర్శ.



2

## 54 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా






- 2700 గజాల ప్రజావసరాల స్థలం స్వాధీనం.
- అనుమతి ఒకచోట నిర్మాణం మరొకచోట వెలుగులోకి.
- ఫెన్సింగ్ వేసి పబ్లిక్ స్పేస్ బోర్డులు ఏర్పాటు.

2


## అక్రిడిటేషన్ గడువు పొడిగింపు



2

## రెండో రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- 4.52 లక్షల మంది విద్యార్థుల హాజరు.
- 10,374 మంది గైర్హాజరు నమోదు.



దైనమిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక WWW.JANAMVOICE.COM RNI NO:TGTEL/26/A0383
www.janamvoice.com
epaper.janamvoice.com
శుక్రవారం 27 - 02 - 2026


## ప్రధాని మోడీకి ఆరుదైన గౌరవం

**జనం వాయిస్, డెస్క్:**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా.. ఈ రెండు దేశాల నుంచి అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్న అతి కొద్దిమంది ప్రపంచ నాయకుల జాబితాలో ఆయన చేరారు. ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఆ దేశ పార్లమెంట్ 'నెస్సెట్' అత్యున్నత పురస్కారమైన 'స్పీకర్ ఆఫ్ ద నెస్సెట్ మెడల్'ను ప్రదానం చేసింది. జెరూసలంలో నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా చేతుల మీదుగా మోదీ ఈ పతకాన్ని అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్న తొలి వ్యక్తిగా మోదీ నిలవడం విశేషం ప్రధాని మోదీ 2018లో పాలస్తీనా అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తీనా'ను అందుకున్నారు. ఒకవైపు ఇజ్రాయెల్తో వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే, మరోవైపు పాలస్తీనాకు మానవతా సాయం కొనసాగించడం ద్వారా భారత్ తన ప్రత్యేక దౌత్య వైఖరిని ప్రదర్శిస్తోందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.

## కలవర పెడుతున్న ఆత్మహత్యలు.

**జనం వాయిస్, హైదరాబాద్:**

**తెలుగు రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న యువతుల ఆత్మహత్యల తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే ముగ్గురు యువతులు ప్రేమ విఫలమైందనే కారణంతో తమ నిండు జీవితాలను అర్ధాంతరంగా ముగించేశారు. ఇందులో ఒకరు యూట్యూబ్లో ఫేమసైన యువతి, మరొకరు బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని, ఇంకొకరు ఫిజియోథెరపీ చదువుతున్న మెడికల్ స్టూడెంట్ ఈ ముగ్గురు వేర్వేరు ప్రాంతాలకు చెందిన వారైనా, ప్రాణాలు తీసుకోవడానికి కారం మాత్రం ప్రేమ వ్యవహారమే కావడం ఆందోళన కలిగిస్తోంది.**

**అమ్మానాన్న క్షమించండి అంటూ రజిని...**

ఆంధ్రప్రదేశ్లో విశాఖకు చెందిన రజిని అనే యువతి మధురవాడలోని ఒక ప్రైవేటు కాళాశాలలో ఫిజియోథెరపీ సెకండ్ ఇయర్ చదువుతోంది. ప్రేమించిన వ్యక్తి తనను వదిలేసి వెళ్లిపోవడాన్ని ఆమె జీర్ణించుకోలేకపోయింది. అతడిని వదిలి నేను ఉండలేకపోతున్నాను అంటు తన ఆవేదన వెళ్లగక్కుతూ సూసైడ్ నోట్ రాసింది. తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయం చూసి ఆమె ఆత్మహత్య చేసుకుంది. చనిపోయే ముందు అమ్మానాన్న నన్ను క్షమించండీ అంటూ ఆమె రాసిన లేఖ అందరికీ కన్నీళ్లు పెట్టిస్తోంది. ఈ ఘటనపై విశాఖ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**యూట్యూబర్ కోమలి విషాదాంతం**

హైదరాబాద్లో పేరున్న యూట్యూబర్ కోమని మంగళవారం ఆత్మహత్యకు పాల్పడింది. ఎంతో ఉత్సాహంగా వీడియోలు చేస్తూ అందరికీ తెలిసిన కోమని, తన వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒడిదుడుకులను తట్టుకోలేకపోయింది. తాను ప్రేమించిన వ్యక్తి మరో యువతికి దగ్గరవుతున్నాడనే బాధతో ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. తనను నమ్మిన ప్రేమ దక్కలేదన్న వేదనతో ఆమె తన జీవితాన్ని ముగించుకోవడం తోటి యూట్యబర్లను ఆమె ఫాలోవర్లను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇప్పుడు ఆమె స్నేహితుడు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎప్పుడు విచారణకు రమ్మంటే అప్పుడు రావాలని సూచించారు.

**బాసర ట్రిపుల్ ఐటీలో వసంత ఆత్మహత్య**

వనపర్తి జిల్లాకు చెందిన వసంత అనే విద్యార్థిని బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకుంది. వసంత ఆత్మహత్య వెనుక ఒక విషాదకరమైన బ్యాక్గ్రౌండ్ ఉంది. వసంతను పెళ్లి చేసుకోవాలని ఆమె బావ కోరగా ఇప్పుడు పెళ్లి వద్దని నిరాకరించింది. ఈ కారణంతో బావ ఆత్మహత్య చేసుకున్నాడు. తన వల్లే ఈ అపశ్రుతి జరిగిదనే భయంతోనో లేదా ఆ వేదనను తట్టుకోలేకనో, వసంత హాస్టల్ గదిలోనే ఉరి వేసుకొని ప్రాణాలు విడిచింది. ఈ ఘటన బాసర ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో విషాద ఛాయలు నింపింది. ప్రేమ విఫలమైందనే కారణంతో ముగ్గురు యువతులు ఆత్మహత్య చేసుకోవడం తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మా ఉసురు తగులుద్ది

- మొదటిపేజీ తరువాయి...

వేసుకుని, క్రమంగా రేకుల ఇళ్లు, పక్కా ఇళ్లు నిర్మించుకున్నారు. సుమారు 17 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి విలువ కొన్ని కోట్ల రూపాయలు ఉంటుందని సమాచారం. గతంలోనే అధికారులు ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, ఇళ్ల నిర్మాణాలు ఆగకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు ఈ తొలగింపు చర్యలు చేపట్టినట్లు రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఘటనపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా వంటి పార్టీల నేతలు బాధితులకు మద్దతుగా నిలుస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. పేదల ఇళ్లను కూల్చడం అమానుషమని, వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో తాము పేదలకు అండగా ఉన్నామని, ఇప్పుడు అధికార పార్టీ నాయకులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టారు.అధికార కాంగ్రెస్ నేతలు ఈ విషయంలో ఆచితూచి స్పందిస్తున్నారు. ఇవి భూదాన్ భూములు కావడం వల్ల చట్టపరమైన చిక్కులు ఉన్నాయని, ప్రభుత్వ భూములను ఆక్రమించడం సరైనది కాదని కొందరు నేతలు వివరిస్తున్నారు. అయితే, నిజమైన పేదలకు అన్యాయం జరగకుండా చూస్తామని, అర్హులైన వారికి ప్రభుత్వం తరపున ఇళ్ల పట్టాలు లేదా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని స్థానిక కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ ఆక్రమణలు మొదలయ్యాయని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వారు పేర్కొంటున్నారు.

**ఖమ్మంలో ఉద్రిక్త పరిస్థితులు**

ఖమ్మంలో ఇళ్ల కూల్చివేత వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధితులు తమ సామాన్లతో శిథిలాల మధ్యే వర్షంలో కాలం గడుపుతున్నారు. పిల్లల చదువుల కారణంగా తమను కరుణించాలని, తమకు గూడు కల్పించాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని, రాజకీయాల కంటే పేదల బతుకులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తులు వ్యక్తమవుతున్నాయి.

## ప్రభుత్వ విద్యకు కొత్త దిశ

- మొదటిపేజీ తరువాయి...



తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు భారతీయ విద్యా భవన్, జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్ తరహాలో ప్రమాణాలతో అభివృద్ధి చెందాలనే దిశగా కార్యాచరణ చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉదయ భోజన పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితి మెరుగుపడేలా పోషకాహారం అందించడమే లక్ష్యమని చెప్పారు. ఈ పథకంలో అందించే పాలను విజయా డైరీ నుంచి సేకరించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ చర్యల ద్వారా విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాకుండా, చదువుపై దృష్టి కేంద్రీకరించే వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. కోర్ అర్బన్ ప్రాంతం మినహా ఇతర నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవాణా సదుపాయం కల్పించాలని ప్రతిపాదించారు. విద్యుత్ బస్సుల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేసి, పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దు చేయడంతో పాటు వసూలైన మొత్తాన్ని తిరిగి పొందేలా కఠిన నిబంధనలు రూపొందించాలని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన సిఫారసులను ప్రజాభిప్రాయం కోసం అధికారిక వెబ్సైట్లలో ఉంచి పారదర్శకతను పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యను సమాన అవకాశాల వేదికగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## షాపింగ్ మాల్లో అగ్ని ప్రమాదం

- మొదటిపేజీ తరువాయి...

మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ ఇంజన్లతో సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదం మరింత తీవ్రతరం కాకుండా ఉండేందుకు, మంటలు పక్కనే ఉన్న ఇతర వాణిజ్య భవనాలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. భవనం వెలుపలి నుంచి, లోపలి నుంచి నీటిని చిమ్మి మంటలు తీవ్రత తగ్గించారు. ప్రమాదం జరిగిన సమయంలో షాపింగ్లో మాల్లో సిబ్బంది, వినియోగదారులు ఉన్నట్టు సమాచారం. భవనంలో చిక్కుకున్న సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ప్రత్యేక బృందాలు అతికష్టమ్మీద లోపలికి వెళ్లి వారిని రక్షించారు.

**కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది!**

ఈ భారీ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేదా ఇంకా ఏదైనా కారణం ఉందో పోలీసులు విచారణ మొదలు పెట్టారు. అంతే కాకుండా ప్రమాదం జరిగిన భవనంలో అగ్ని మాపక రక్షణ వ్యవస్థలు సరిగా ఉన్నాయో లేవో కూడా తనిఖీ చేయనున్నారు. ప్రస్తుతానికి మంటలు అదుపులోకి వచ్చాయి. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ను అధికారులు క్రమబద్ధీకరించారు

## బిఆర్ఎస్ హయాంలోనే గుడిసెల కూల్చివేత

**జనం వాయిస్, ఖమ్మం, ఫిబ్రవరి 26:**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెలుగుమట్లలో పేదల గుడిసెల కూల్చివేత అంశంపై మీడియా సమావేశంలో స్పందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 2023 జూలై 15న వెలుగుమట్లలో పేదల గుడిసెలను కూల్చివేశారని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు అదే నాయకులు పేదల ఇళ్లు కూలగొడుతున్నామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పేదలపై ప్రేమ ఉన్నట్టు గోబెల్స్ తరహా ప్రచారం చేయడం సరికాదని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం పేదల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిందని, నిజమైన ఏ పేదవాడినీ ఇబ్బంది పెట్టబోమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బాధితులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. నష్టపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. వాస్తవాలను ప్రజల ముందుంచుతామని, పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

## 54 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

**జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 26:**

హైడ్రా సంస్థ హైడ్రా నెక్నాంపూర్లో విలువైన ప్రభుత్వ భూమిని కాపాడింది. సుమారు 2700 గజాల ప్రజావసరాల స్థలాన్ని ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుని, దాని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఈ భూమి మార్కెట్ విలువ సుమారు 54 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్నాంపూర్ గ్రామంలోని సర్వే నంబరు 31లో 59.14 ఎకరాల ప్రభుత్వ భూమి 2002లో సచివాలయ ఉద్యోగులకు కేటాయించబడింది. 2007లో అనుమతులతో లేఅవుట్ రూపొందించి, ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. లేఅవుట్ ప్రకారం 2700 గజాలు పార్కు మరియు ఇతర ప్రజావసరాల కోసం కేటాయించగా, కొంతమంది దానిని ప్లాట్లుగా మార్చి విక్రయించినట్లు విచారణలో బయటపడింది. సచివాలయ ఉద్యోగుల కాలనీకి ఆనుకుని ఉన్న సర్వే నంబరు 22లోని వెంకటేశ్వర కాలనీ ప్లాట్ను చూపించి నిర్మాణ అనుమతి తీసుకుని, వాస్తవానికి పార్కు స్థలంలో నిర్మాణాలు చేపట్టిన ఘటన వెలుగుచూసింది. పునాదులు, స్తంభాలు వేసి స్లాబ్ దశకు చేరుకున్న నిర్మాణాలను హైడ్రా అధికారులు నిలిపివేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో మున్సిపాలిటీ, రెవెన్యూ శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగించారు. అదనంగా గుట్టను ప్లాట్లుగా మార్చి విక్రయించిన మరో ఐదు ప్లాట్లలో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను కూడా తొలగించారు. మొత్తం 2700 గజాల ప్రజావసరాల ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, పబ్లిక్ స్పేస్గా బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో హైడ్రా కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

## రాష్ట్రానికి కొత్త సిఎస్, డిజిపిలు ఎవరు?

- మొదటిపేజీ తరువాయి...

రామకృష్ణారావు పదవీ కాలం మార్చి 31వ తేదీ తో ముగియనుంది. ఇప్పటికే రామకృష్ణారావుకు ఒకసారి ఏడునెలలు సర్వీస్ పొడిగింపును ప్రభుత్వం ఇచ్చిన నేపథ్యంలో మరోసారి ఆయన పదవీకాలాన్ని పెంచే అవకాశాలు లేవని సీనియర్ ఐఏఎస్లు పేర్కొంటుండడంతో సిఎస్ ఎవరన్న చర్చ ప్రస్తుతం హాట్టాపిక్గా మారింది. అయితే, మరికొందరు ఐఏఎస్లు మాత్రం ప్రస్తుత సిఎస్ రామకృష్ణారావు పదవీ కాలాన్ని పొడిగించే అవకాశం ఉందని పేర్కొంటుండడం విశేషం. ఈ నేపథ్యంలోనే రామకృష్ణారా వు పదవీ కాలాన్ని పొడిగిస్తారా లేక కొత్తవారిని ఎంపిక చేస్తారా? అ న్న విషయం త్వరలో తేలనుంది. అయితే, సిఎస్ రామకృష్ణారావు పదవీ పొడిగింపుపై కేంద్రం నుంచి సానుకూలత రాకుంటే ఆ పదవిని దక్కించుకునేందుకు సీనియర్ ఐఏఎస్లు పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్లుగా తెలిసింది. మరోవైపు సిఎస్ పదవిని దక్కించుకునేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరైతే రామకృష్ణారావు పదవీ కాలాన్ని పొడిగించవద్దని కొందరు సీనియర్ ఐఏఎస్లు ఫిర్యాదులు చేసినట్లుగా తెలిసింది.

## అక్రిడిటేషన్ గడువు పొడిగింపు

**జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 26:**

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది. ఈ పిటిషన్లో, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరఫున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్ అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని, జర్నలిస్టులకు న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## రెండో రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 26:**

రాష్ట్రంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. రెండో రోజు గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ద్వితీయ భాష పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోలేదని తెలిపారు. మొత్తం 4,63,354 మంది విద్యార్థులు పరీక్షలకు నమోదు చేసుకోగా, 4,52,980 మంది హాజరయ్యారని వివరించారు. 10,374 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించినట్లు తెలిపారు. మాల్ ప్రాక్టీస్కు సంబంధించిన నాలుగు ఘటనలు నమోదయ్యాయి. వరంగల్లో ముగ్గురు, రంగారెడ్డి జిల్లాలో ఒకరు అక్రమాలకు పాల్పడుతూ పట్టుబడ్డారని పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వనపర్తి, వికారాబాద్, భద్రాద్రి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని పరీక్షా కేంద్రాల పర్యవేక్షణకు ప్రత్యేక పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని బోర్డు అధికారులు స్పష్టం చేశారు.

# ఎడిటోరియల్

## ఖర్చుల ఒత్తిడి మధ్య మధ్యతరగతి మౌన పోరాటం

- ఆదాయం పెరుగుతున్నా జీవన వ్యయం మరింత వేగంగా పెరుగుతోందా?
- గృహం, విద్య, ఆరోగ్యం కుటుంబ బడ్జెట్‌ను కుదిపేస్తున్న మూడు స్తంభాలు
- వినియోగ సంస్కృతి, సామాజిక ఒత్తిళ్లు అవసరాల పరిమితి ఎక్కడ?
- అభివృద్ధి అంటే సంపాదనమా? లేక జీవన నాణ్యతా?

పట్టణీకరణ వేగంగా విస్తరిస్తున్న ఈ కాలంలో నగర జీవితం అనేక అవకాశాలకు నాంది పలుకుతోంది. మెరుగైన ఉపాధి, ఉన్నత విద్య, ఆధునిక వైద్య సేవలు, సౌకర్యవంతమైన రవాణా ఇవి నగరాలను ఆకర్షణీయ కేంద్రాలుగా మార్చాయి. అయితే ఈ సౌకర్యాల వెనుక ఒక మౌన ఒత్తిడి పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు ఆదాయం, ఖర్చుల మధ్య సమతుల్యత కోసం నిరంతర పోరాటం చేస్తున్నారు. ఆదాయం పెరిగినట్లు కనిపించినా, జీవన వ్యయం అంతకంటే వేగంగా పెరుగుతోందన్న భావన బలపడుతోంది.

గృహం నగర జీవనంలో అతిపెద్ద ఆర్థిక భారంగా మారింది. స్వంత ఇల్లు కలగా మిగిలిపోతున్న కుటుంబాలు పెరుగుతున్నాయి. అద్దె భారం లేదా గృహ రుణభారం రెండింటిలో ఏదో ఒకటి తప్పనిసరిగా ఎదురవుతోంది. నగర కేంద్రాలకు సమీపంగా ఉండాలంటే అధిక అద్దె, దూరంగా ఉండాలంటే రవాణా ఖర్చులు. ఈ రెండు మధ్య సమతుల్యత సాధించడం సవాలుగా మారింది. గృహ వ్యయం కుటుంబ బడ్జెట్‌లో ప్రధాన భాగాన్ని ఆక్రమిస్తోంది.

విద్యా ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్ష సహజం. కానీ విద్యా ఫీజులు, అదనపు శిక్షణ, పుస్తకాలు, రవాణా ఇవి కుటుంబాలకు ఆర్థిక ఒత్తిడిని పెంచుతున్నాయి. విద్యను పెట్టుబడిగా భావించినప్పటికీ, ఆ పెట్టుబడి భారంగా మారుతోంది. మంచి భవిష్యత్తు కోసం చేసే ఖర్చు ప్రస్తుత జీవనాన్ని కఠినతరం చేస్తోంది.

ఆరోగ్య ఖర్చులు మరో ముఖ్య అంశం. నగర జీవనశైలి ఒత్తిడి, కాలుష్యం, వేగవంతమైన జీవన విధానం ఆరోగ్య సమస్యలను పెంచుతున్నాయి. వైద్య సేవలు మెరుగైనప్పటికీ, వాటి ఖర్చు కూడా పెరుగుతోంది. ఆరోగ్య బీమా ఉన్నా లేకపోయినా అనుకోని ఖర్చులు కుటుంబాల ఆర్థిక ప్రణాళికను కుదిపేస్తున్నాయి. చికిత్స కంటే నిరోధక ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టాల్సిన అవసరం స్పష్టమవుతోంది.

ఇంకో కోణంలో వినియోగ సంస్కృతి పెరుగుతోంది. సామాజిక మాధ్యమాల ప్రభావం, సామాజిక స్థాయి చూపించాలనే తపన, విలాసాల పట్ల ఆకర్షణ ఇవి అవసరాలను ఆకాంక్షలుగా మార్చుతున్నాయి. ఒకప్పుడు అవసరం కాని అంశాలు ఇప్పుడు తప్పనిసరిగా భావించబడుతున్నాయి. అవసరం, విలాసం మధ్య గీత చెదిరిపోతోంది. ఈ పరిస్థితి ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతోంది. నగర జీవితం వేగవంతమైంది. ఎక్కువ సంపాదన కోసం ఎక్కువ పని, ఎక్కువ పని కోసం తక్కువ విశ్రాంతి ఇలా జీవన చక్రం తిరుగుతోంది. కుటుంబంతో గడిపే సమయం తగ్గుతోంది. మానసిక ప్రశాంతత క్షీణిస్తోంది. ఆర్థిక భద్రత కోసం చేసే కృషి కొన్నిసార్లు జీవన నాణ్యతను తగ్గిస్తోంది. అభివృద్ధి అంటే కేవలం ఆదాయం పెరగడమేనా? లేక జీవితం సంతోషకరంగా ఉండడమా? అనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమవుతోంది. పరిష్కారం సమతుల్య ప్రణాళికలో ఉంది. కుటుంబ బడ్జెట్‌పై స్పష్టమైన అవగాహన అవసరం. అవసరాలను ప్రాధాన్యంగా పెట్టుకోవాలి. పొదుపు సంస్కృతి పెంపొందించాలి. ఆర్థిక సాక్షరత పెరిగితేనే ఖర్చుల ఒత్తిడిని నియంత్రించవచ్చు. ప్రభుత్వం కూడా గృహ, విద్య, ఆరోగ్య రంగాల్లో సమతుల్య విధానాలు అమలు చేయాలి. పట్టణ ప్రణాళికలో ప్రజల జీవన నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మొత్తంగా నగర జీవితం అవకాశాలతో పాటు సవాళ్లను కూడా తీసుకువచ్చింది. మధ్యతరగతి కుటుంబాలు ఈ మార్పుల మధ్య నిలబడేందుకు కృషి చేస్తున్నాయి. ఖర్చుల ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొంటేనే స్థిరత్వం సాధ్యమవుతుంది. అభివృద్ధి అంటే కేవలం నగరాల విస్తరణ కాదు; అక్కడ నివసించే ప్రజల జీవన నాణ్యత మెరుగుపడటం కూడా. ఆ సమతుల్యత సాధించినప్పుడే నగర జీవితం నిజంగా సార్థకమవుతుంది. ఇంకో కోణంలో చూస్తే ఆకాంక్షలు, అవసరాల మధ్య గీత చెదిరిపోతోందా అన్న ప్రశ్న కూడా ఉంది. వినియోగ సంస్కృతి పెరగడంతో జీవన ప్రమాణాలను నిలబెట్టుకోవాలనే ఒత్తిడి పెరిగింది. సామాజిక స్థాయిని చూపించాలనే తపన అదనపు ఖర్చులకు దారి తీస్తోంది. అవసరాలు, విలాసాల మధ్య తేడా గుర్తించకపోతే ఆర్థిక ఒత్తిడి మరింత పెరుగుతుంది.

నగర జీవితం సౌకర్యాలు అందించినా, మానసిక ప్రశాంతత తగ్గుతోందన్న భావన ఉంది. ఎక్కువ సంపాదన కోసం ఎక్కువ పని, ఎక్కువ పని కోసం తక్కువ విశ్రాంతి ఇలా జీవన చక్రం వేగంగా తిరుగుతోంది. కుటుంబ సమయం తగ్గుతోంది. ఆర్థిక భద్రత కోసం చేసే కృషి కొన్నిసార్లు జీవన నాణ్యతను తగ్గిస్తోంది.

పరిష్కారం సమతుల్య ప్రణాళికలో ఉంది. ఆదాయం, ఖర్చులపై స్పష్టమైన అవగాహన అవసరం. అవసరాలను ప్రాధాన్యంగా పెట్టుకోవాలి. పొదుపు సంస్కృతి పెంపొందించాలి. ప్రభుత్వం కూడా గృహ, విద్య, ఆరోగ్య రంగాల్లో సమతుల్య విధానాలు అమలు చేయాలి. పట్టణ ప్రణాళికలో ప్రజల జీవన నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

మొత్తంగా నగర జీవితం అవకాశాలతో పాటు సవాళ్లను కూడా తీసుకువచ్చింది. ఖర్చుల ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొంటేనే మధ్యతరగతి కుటుంబాలు స్థిరంగా ముందుకు సాగగలవు. అభివృద్ధి అంటే కేవలం ఆదాయం పెరగడం కాదు; జీవన నాణ్యత మెరుగుపడటం కూడా. ఆ సమతుల్యత సాధించినప్పుడే నగర జీవితం నిజంగా సార్థకమవుతుంది.

# త్రిస్సూర్‌లో ఆలయ ఉత్సవంలో ఏనుగు దాడి కలకలం

**ప్రభ ఊరేగింపులో అపశృతి**
**వ్యక్తిని గాల్లోకి ఎత్తి నేలకేసి బాదిన ఏనుగు**

**జనం వాయిస్, తిరువనంతపురం, ఫిబ్రవరి 26:**

కేరళ రాష్ట్రంలోని త్రిస్సూర్ జిల్లాలో నిర్వహించిన ఆలయ ఉత్సవం విషాద ఛాయలను సంతరించుకుంది. దేవుడి ప్రభను ఏనుగుపై ఊరేగించేందుకు చేసిన ఏర్పాట్ల మధ్య అకస్మాత్తుగా ఏనుగు ఆగ్రహానికి లోనై ఒక వ్యక్తిపై దాడి చేసింది. ఉత్సవ వేడుకల మధ్య జరిగిన ఈ ఘటన భక్తులను భయాందోళనలకు గురి చేసింది. సంఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రి0స్తున్నాయి. సమాచారం ప్రకారం, దేవుడి ప్రభను పట్టుకుని



నిల్చొన్న వ్యక్తి ఏనుగుపైకి ఎక్కిన కొద్ది సేపటికే ఆ జంతువు అశాంతిగా ప్రవర్తించింది. అనూహ్యంగా తొండంతో అతని కాళ్లు పట్టుకుని గాల్లోకి ఎత్తి తలకిందులుగా తిప్పి నేలకేసి బాదింది. ఒక్కసారిగా జరిగిన ఈ పరిణామంతో అక్కడ ఉన్న పూజారులు, భక్తులు పరుగులు తీశారు. ప్రాంగణంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఏనుగు అదుపు తప్పడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మావటివారు తక్షణమే స్పందించి అతికష్టం మీద ఏనుగును నియంత్రణలోకి తెచ్చారు. గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ఆలయ ఉత్సవాల సమయంలో భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఏనుగులను ఉపయోగించే వేడుకల సందర్భంలో అదనపు జాగ్రత్తలు, వైద్య సదుపాయాలు, నియంత్రణ చర్యలు తప్పనిసరి చేయాలని పరిశీలిస్తున్నారు. ఘటనపై విచారణ కొనసాగుతోంది.

# బీజాపూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

**- కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి**



**జనం వాయిస్, రాయపూర్, ఫిబ్రవరి 26:**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్ర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. అటవీ ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనతో జిల్లా వ్యాప్తంగా అప్రమత్తత పెంచారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఇంద్రావతి నది తీరంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాగి ఉన్నారని తెలిసింది. ఈ సమాచారంతో భద్రతా బలగాలు ప్రత్యేక గాలింపు చర్యలు ప్రారంభించాయి. కాంబింగ్ కొనసాగుతుండగా అక్కడ దాగి ఉన్న మావోయిస్టులు అకస్మాత్తుగా కాల్పులు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. దీనికి ప్రతిగా భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. జరిగిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్లు ధృవీకరించారు. సంఘటన స్థలంలో ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం మృతదేహాలను గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఎదురుకాల్పుల అనంతరం ప్రాంతంలో భద్రతా బలగాలు మరింత ముమ్మర కాంబింగ్ చేపట్టాయి. పరిసర గ్రామాల్లో అప్రమత్తత చర్యలు కొనసాగుతున్నాయి. మావోయిస్టుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# మహాప్రభు కృపకు శంకుస్థాపన

**జంషెడ్‌పూర్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా జగన్నాథ ఆలయ భూమిపూజ**

**జనం వాయిస్, జంషెడ్‌పూర్, ఫిబ్రవరి 26:**

ద్రౌపది ముర్ము జార్ఖండ్ రాష్ట్రంలోని జంషెడ్‌పూర్ లో నిర్మించనున్న శ్రీ జగన్నాథ ఆలయం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ భారత ఆధ్యాత్మిక సంప్రదాయంలో ప్రేమ, కరుణలకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. ప్రతి జీవిపై, ప్రతి



వృక్షంపై దయాభావం కలిగి ఉండాలని మన సంస్కృతి ఉపదేశిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ విలువలు కీలకమని ఆమె అన్నారు. మహాప్రభు జగన్నాథుడు సర్వలోకాధిపతి అని, ఆయన కృప సమస్త మానవాళిపై సమానంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎలాంటి భేదభావం లేకుండా అందరికీ అనుగ్రహం చెల్లుతుందని చెప్పారు. ఈ సందేశం సమానత్వానికి మార్గదర్శకమని వివరించారు. ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత ఇది ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ధార్మిక సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ భూమిపూజ జార్ఖండ్‌లో భక్తి, ఐక్యత భావాలను మరింత బలపరిచింది.

# భారత్ ఇజ్రాయెల్ ప్రత్యేక సంబంధాలు

**జనం వాయిస్, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహూ మధ్య విస్తృత స్థాయి చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా భారత్‌ఇజ్రాయెల్ సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాలని ఇద్దరు నాయకులు సంయుక్తంగా ప్రకటించారు. ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్యం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించాలని నాయకులు అంగీకరించారు. ముఖ్యంగా కీలక మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల భాగస్వామ్యాన్ని ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధనాభివృద్ధి, పారిశ్రామిక పురోగతిలో పరస్పర భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని స్పష్టం చేశారు.



వ్యవసాయ రంగంలో సహకారాన్ని మరింత విస్తరించేందుకు వ్యవసాయ ప్రావీణ్య కేంద్రాల సంఖ్యను 100కు పెంచాలని నిర్ణయించారు. ఈ కేంద్రాలు రైతులకు ఆధునిక సాంకేతికతలు, ఉత్తమ పద్ధతులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతుల ఆదాయ వృద్ధి, ఉత్పాదకత పెంపుకు ఈ చర్యలు దోహదపడతాయని భావిస్తున్నారు. భారత్‌ఇజ్రాయెల్ మధ్య ఈ కొత్త దశ సంబంధాలు ఆర్థిక, సాంకేతిక, వ్యవసాయ రంగాల్లో పరస్పరాభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య విశ్వాసం, సహకారం మరింతగా బలపడే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అవినీతి రహిత పాలన అందిస్తాం.

- అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి.
- మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి.

**జనం వాయిస్, మంథని, ఫిబ్రవరి 26:**

మంథని మున్సిపల్ లో అవినీతి రహిత పాలనను అందిస్తామని.. మంథని అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలని మునిసిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి లు అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డిలను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో జర్నలిస్టులు ఎంతో కీలకమైన వ్యక్తులని ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగిన వారికే ముందుగా తెలుస్తుందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి జర్నలిస్టులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో అర్హులను గుర్తించేందుకు



సహకరించాలన్నారు. జర్నలిస్టుల సహకారం తో మంథని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం జర్నలిస్టులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, పెండ్యాల రాంకుమార్, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కనగర్తి గ్రామంలో ప్రకృతివ్యవసాయం పై అవగాహన సదస్సు



**జనం వాయిస్, జమ్మికుంట:**

జమ్మికుంట కృషివిజ్ఞాన కేంద్రం ప్రకృతివ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా గురువారం రోజున కనగర్తి గ్రామంలో దీ=జ రైతు గూడా కనకయ్య దీ=జ వద్ద దీ=జఇన్చార్జ్ మురళీధర్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంలో వచ్చేటువంటి మోగిపురుగు పచ్చపురుగు మరియు తెగుళ్లఐనటువంటి తాటిఆకుతెగుళ్లు, అగ్గితెగులు, పాముపొడ తెగుళ్లు, ఎలా నివారించుకోవాలో వారికి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీమాస్త్రం, జీవామృతం, పుల్లటి మజ్జిగ వాటి



యొక్క ఉపయోగాలు పనిచేసే విధానం పురుగుల పైన తెగుళ్లపైన పనిచేసే విధానం గురించి రైతులకు వివరించడం జరిగింది. ప్రత్యక్షంగా అగ్నిఅస్త్రం తయారుచేసి రైతులకు చూపించడం జరిగింది. తక్కువ ఖర్చు తోటి పురుగులు మరియు తెగుళ్లను ఎలా అరికట్టాలో రైతులకు వివరించడం జరిగింది. భూమి ఆరోగ్యం మరియు మానవాళి ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలేటర్స్ ఆకేంద్ర, మమత, కిరణ్ మరియు సుమారుగా 30 మంది రైతులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు హుజురాబాద్ ఆధ్వర్యంలో

**- సాయిబాబా దేవాలయ 19వ వార్షికోత్సవం.**



**జనం వాయిస్ ,హుజురాబాద్;**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత. శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ నవదశ 19వ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమస్త దేవతారూప సర్వసిద్ధి ప్రదాయక సర్వభక్త జనోద్ధార సాయినాథ నమోస్తుతే. హుజురాబాద్ సాయిబాబా టెంపుల్ లో గురువారం రోజున శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయములో ఉదయం 8-30 నిలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, అఖండ దీపారాధన, దత్తాత్రేయ స్వామి పూజ, శ్రీషిరిడి సాయిబాబా పూజలు జరుపబడింది. 10-00 గంలకు శ్రీ శిరిడి సాయిబాబా స్వామి వారికి పంచామృతాభిషేకం జరుపబడింది. మద్యాహ్నం గం12-30నిలకు హారతి, మంత్రపుష్పం, తీర్ధ ప్రసాద వితరణ పెద్ద సంఖ్యలోభక్తులు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు వెంపటి సదానందం, ఇనుగాల సత్తిబాబు, ఆలయ కమిటీ, అర్చకులు, బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, హుజురాబాద్ మండల అధ్యక్షులు నడిగోటి రమేష్, ప్రధాన కార్యదర్శి మమునూరి ప్రవీణ్, ఉపాధ్యక్షులు కొల్లిపాక క్రాంతి కుమార్, కొత్తూరు జీవన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా భక్తుల పై ఉండాలని బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు కోరుకున్నారు.

## సర్పంచులను అవమానించిన డిపిఓ జగదీశ్వర్, డిఎల్పిఓ శ్రీనివాస్ లను

# సస్పెండ్ చేయాలి

- అధికారుల పై చట్టపరమైన చర్యలు గూర్చి మంత్రి సీతక్క, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద కి ఫిర్యాదులు చేస్తాం.
- డిపిఓ జగదీశ్వర్, డిఎల్పిఓ శ్రీనివాస్ లు మా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ, సర్పంచులకు వెంటనే క్షమాపణ చెప్పాలి.
- టి పి సి సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ స్టేట్ ఇంచార్జి తిప్పారావు సంపత్.

**జనం వాయిస్, హుజురాబాద్:**

హుజురాబాద్ మండలం సింగపూర్ కిడ్స్ కాలేజీలో గత రెండు రోజులుగా. సైదాపూర్, వీణవంక మండలాల 53 మంది నూతన సర్పంచులకు నిర్వహిస్తున్న జనరల్ ఓరియంటేషన్ శిక్షణలో అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను కించపరిచేలా ఉందని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ స్టేట్ ఇంచార్జ్ తిప్పారపు సంపత్ తీవ్రంగా మండిపడ్డారు. హుజురాబాద్ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు.శిక్షణ పేరుతో మా ఎస్సీ ఎస్టీ బీసీ



మైనార్టీ, మహిళా సర్పంచులను అవమానపరిచే విధంగా ఒక నేరస్తులుగా, ఒక స్కూలు పిల్లలుగా, నిలిచోబెట్టిన డిపిఓ జగదీశ్వర్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరి సైదాపూర్, ఎంపీడీవో రాజేశ్వరరావు ఇల్లంతకుంట, ఎంపీఓ సురేందర్ వీణవంక, గ్రామ సెక్రటరీ రేవంత్ రెడ్డి, స్వచ్ఛభారత్ రమేష్ లు కుర్చీలపై కూర్చొని సర్పంచ్ లను నిలబెట్టడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని మా సర్పంచులను నిలబెట్టి, తాము మాత్రం కుర్చీల్లో కూర్చొని ఫోటోలకు ఫోజులిస్తూ అహంకారాన్ని ప్రదర్శించారని ఆరోపించారు.పోలీసులు నేరస్తులను మీడియా ముందు ఎలాగైతే నిలబెట్టి ఫోటోలు తీస్తారో, అదే విధంగా నూతన సర్పంచులను నిలబెట్టి ఫోటోలు దిగడంవారిని అవమానించడమేనని తిప్పారపు సంపత్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులను అవమానపరిచిన సదరు అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులకు కనీస గౌరవం




ఇవ్వని అధికారులు శిక్షణ ఇవ్వడానికి అనర్హులు. అధికారుల నియంతృత్వ ధోరణిని సహించేది లేదు ఇలాంటి ఘటనలు మా ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఉన్నాయని తిప్పారపు సంపత్ హెచ్చరించారు. మా సర్పంచ్ లను అవమానించిన ఈ అధికారుల పై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కి, మా మహిళ సర్పంచులనుఅవమానించినందుకు మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదకి ఫిర్యాదు చేస్తాము, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, వివిధ పార్టీల సర్పంచులను అవమానించిన ఘటనను జిల్లా కలెక్టర్ సీరియస్ గా తీసుకొని వారి పై సస్పెన్షన్ వేటు వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము ఈ సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడీ రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ చిట్యాల రేవంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ మున్సిపాలిటీ లో బిజెపి కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

- హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం గళం విప్పండి.
- డంపు యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి.
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.

**జనం వాయిస్, హుజరాబాద్:**

హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి , సమస్యల పరిష్కారం కోసం గళం విప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బీజేపీ కౌన్సిలర్లకు సూచించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ కి ఎన్నికైన నూతన కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం గురువారం రోజున జరిగింది. ఈ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. హుజురాబాద్ పట్టణ అభివృద్ధి కోసం బిజెపి కౌన్సిలర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీ అధికార పగ్గాలు కాంగ్రెస్ కు పట్టణ అభివృద్ధి పట్ల తగిన చిత్తశుద్ధి లేదన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ల అయినా హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రతిపక్ష స్థానంలో బిజెపి కౌన్సిలర్లే ప్రజలకు బాటగా నిలిచి , వారి సమస్యల పరిష్కారం , పట్టణాభివృద్ధి కోసం నిరంతర కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హుజురాబాద్ మున్సిపాలిటీ శివారులో ( సిరసపల్లి గ్రామం ) డంపు యార్డు ఏర్పాటు ప్రతిపాదన ను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మూడు ఉమ్మడి జిల్లా పరిధిలోనీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సంబంధించిన మొత్తం చెత్తను ఇక్కడి ప్రాంతానికి తరలిస్తే హుజురాబాద్ భవిష్యత్తుకే ప్రమాదం తలెత్తే అవకాశం ఉందన్నారు. నేషనల్ హైవే కు, హుజురాబాద్ మున్సిపాలిటీ శివారులో,సిరసపల్లి గ్రామం వద్ద దంపు యార్డ్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ప్రజల ను , హుజురాబాద్ భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దంపు యార్డ్ ఏర్పాటును




విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విరమించుకోకపోతే ప్రజా పోరాటం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజరాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు కౌన్సిలర్లు కోలుగురి సుమలత సుమన్, దామెర అనూష అనురాగ్ పంజాల మనోజ్ తూర్పాటి లక్ష్మి దుర్గ రాజు కొండ ప్రశాంతి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు బిజెపి మాజీ కౌన్సిలర్లు పైళ్ల వెంకటరెడ్డి నల్ల సుమన్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు.

**జనం వాయిస్, పెద్దపల్లి:**

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన కోడూరి కొమురమ్మ - శంకర్ గౌడ్ గార్ల కూతురు సమత వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ బియ్యం మరియు పెళ్ళి కూతురు సమత కు పెళ్ళీ చీర అందివ్వడం జరిగింది. ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ గత 21 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు పలు సేవకార్యక్రమాలు చేస్తున్న అన్నారు. ఇట్టి కార్యక్రమంలో చింతం అశోక్, కోడూరి ఆంజనేయులు, సిరిపురం రమేష్, కోడూరి శ్రీనివాస్, నారగొని శ్రీనివాస్, కోడూరి రాజీరు ,జూపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్‌పిఓ సంద మహేందర్ కు దక్కిన అరుదైన గౌరవం




**జనం వాయిస్, జమ్మికుంట:**

